(02 T)

# పదవ తరగతి మాదిరి ప్రశ్న పత్రం , మార్చి-2020

# తెలుగు పేపర్ -II (నూతన విధానము)

(ప్రథమ భాష)

**సమయం:2గం॥45ని॥లు** **గరిష్ట మార్కులు:50**

---

**సూచనలు:**

**1) ఈ ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.**

**2) అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.**

**3) ప్రశ్న పత్రం చదవడానికి 15 నిమిషాలు, సమాధానాలు రాయడానికి 2 గంటల 30నిమిషాలు సమయం ఉంటుంది.**

**4) సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.**

---

## విభాగం- I

అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)

1. **రామాయణంలోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి.** 4 మార్కులు

    (అ) శ్రీరాముడు యుద్ధరీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ విభాగాలుగా విభజించాడు.

    (ఆ) ఇంద్రుడు పంపగా మాతలి దివ్యరథంతో శ్రీరాముడి దగ్గరకి వచ్చాడు.

    (ఇ) లంక మీదికి దండయాత్ర మొదలైంది.

    (ఈ) లంకలో రావణుడు మంత్రులతో సమావేశమయ్యాడు.

2. **కింది అపరిచిత పద్యాలలో ఒక దానికి అర్థవంతమైన భావంరాయండి.** 4మార్కులు

సరసము విరసము కొఱకే
పరిపూర్ణ సుఖంబులధిక బాధల కొఱకే
పెరుగుట విఱుగుట కొఱకే
ధర తగ్గుట హెచ్చుట కొఱకు తథ్యము సుమతీ!

(లేదా)

ఉప్పు లేని కూర యొప్పదు రుచులకు
పప్పు లేని తిండి ఫలము నీదు
అప్పులేని వాడె యధిక సంపన్నుడు
విశ్వదాభిరామ! వినుర వేమ!

**కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4x1=4 మార్కులు

కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే ఆరింటిని "అరిషడ్వర్గాలు" అంటారు. ఇవి మానవులకు బయటకు కనిపించని శత్రువులు. వీటిని జయించాలంటే పంచేంద్రియాలపైన పట్టు సాధించాలి. ఆ పంచేంద్రియాలేవో కావు, మనం జ్ఞానేంద్రియాలుగా పేర్కొనే చెవి, ముక్కు, నాలుక, కన్ను, చర్మము అనేవే. దశేంద్రియాలలో భాగాలైన కర్మేంద్రియాలన్నీ జ్ఞానేంద్రియాలను అనుసరించి నడుచుకుంటాయి. ఇంద్రియాలపై పట్టు సాధించిన నిగ్రహపరుడినే 'జితేంద్రియుడు' అంటారు. ఇంద్రియ నిగ్రహం లేనివాడు ఐహిక వాంఛల నుండి బయట పడలేదు.

**ప్రశ్నలు**

3. "అరిషడ్వర్గాలు" అని వేటిని అంటారు?
4. జ్ఞానేంద్రియాలేవి?
5. ఇంద్రియాలెన్ని రకాలో రాయండి.
6. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**సంభాషణను చదవి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4x1=4 మార్కులు

రాముః చరణ్! నిన్న నీవు బడికి రాలేదేం?

చరణ్ః నిన్న నేను మా తాతయ్య వాళ్ళ దగ్గరకు వెళ్ళాను. తాతయ్య ఆరోగ్యం బాగాలేదు. చూడటానికి వెళ్ళాను.

రాముః నిన్న మన బడికి 'కళాలయ' అనే స్వచ్ఛంద సేవా సంస్థ వాళ్ళు వచ్చారు. వారు పిల్లలకు వివిధ అంశాల మీద పోటీలు పెట్టి, బహుమతులిస్తారని ప్రధానోపాధ్యాయులవారు తెలిపారు.

చరణ్ః ఏ యే అంశాలలో పోటీలుంటాయో చెప్పారా?

రాముః ఔను, చెప్పారు. 'తెలుగు భాష – గొప్పతనం' పైన వ్యాసరచన పోటీ, 'మాతృభాషలో విద్యాబోధన' అనే అంశంపైన వక్తృత్వపు పోటీ, వేమన, సుమతీ శతక పద్యాలపై పద్యాల పోటీ, వైజ్ఞానిక అంశాలపైన క్విజ్ పోటీ, నిర్వహించనున్నట్లు ఆ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు శ్రీమతి గూడూరు లక్ష్మి తెలియజేశారు.

చరణ్ః నేను పద్యాల పోటీ, క్విజ్ పోటీలలో పాల్గొంటాను.

రాముః నేను వ్యాసరచనకు, వక్తృత్వపు పోటీకి నా పేరు నమోదు చేయించాను.

**ప్రశ్నలుః**

7. ఈ సంభాషణ ఎవరి మధ్య జరుగుతోంది?
8. చరణ్ బడికి ఎందుకు వెళ్ళలేదు?
9. పిల్లలిద్దరు ఏయే పోటీలలో పాల్గొంటున్నారు?
10. పై సంభాషణను ఆధారంగా చేసుకొని ఒక ప్రశ్నను తయారు చేయండి.

## <u>విభాగం-II</u>

**<u>వ్యక్తీకరణ - సృజనాత్మకత</u>** (22 మార్కులు)

**కింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** 5x2=10 మార్కులు

11. "సుగ్రీవుడు" పాత్ర స్వభావం రాయండి.
12. "మీరు చెప్పినట్లుగా నడుచుకొమ్మని మా నాన్నగారు నన్ను ఆజ్ఞాపించారు. వారి ఆజ్ఞ నాకు శిరోధార్యం" అని శ్రీరాముడు విశ్వామిత్రునితో అన్న మాటలను బట్టి నీవేమి గ్రహించావు?
13. మారీచుడు బంగారు జింకగా మారిన సంఘటన మీకు తెలుసు కదా! అందుకు గల కారణాలు ఏమిటి?
14. "విరాధుని వృత్తాంతాన్ని" మీ సొంత మాటల్లో రాయండి.
15. హనుమంతుని మాట తీరును మెచ్చుకొంటూ శ్రీరాముడు లక్ష్మణునితో ఏమన్నాడో రాయండి.

**కింది ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి.** 1x4=4 మార్కులు

16. హనుమంతుడు "లంకాదహనం" గావించిన విధానాన్ని వివరించండి.

(లేదా)

వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన తీరును వివరించండి.

**కింది ప్రశ్నలకు సృజనాత్మకంగా సమాధానాలు రాయండి.** 2x4=8 మార్కులు

17. 'వెన్నెల' పాఠ్యభాగం ఆధారంగా ఎఱ్ఱన రచనా శైలిని గురించి పొగుడుతూ, మీ మిత్రునికి/మిత్రురాలికి లేఖ రాయండి.

(లేదా)

"కోపం మంచిది కాదు" అనే అంశం మీద 'భిక్ష' పాఠ్యభాగం ఆధారంగా వ్యాసం రాయండి.

18. 'ధన్యుడు' పాఠ్యభాగంలో హిరణ్యకుడికి మంథరుడికి మధ్య జరిగిన సంభాషణను సొంతంగా రాయండి.

(లోభ బుద్ధితో ప్రవర్తించి హిరణ్యకుడు చంపకవతి పట్టణంలోని తన నివాసాన్ని కోల్పోయి, అడవుల పాలవుతాడు. మంథరుడు అతనికి స్నేహితుడవుతాడు. అతని కోరిక మీద హిరణ్యకుడు తన పూర్వ వృత్తాంతాన్ని చెబుతాడు.)

మంథరుడుః హిరణ్యకా! నీవు ఇలా అడవుల పాలు కావడానికి కారణం ఏమిటి?

హిరణ్యకుడుః అత్యాశ నన్ను కష్టాలపాలు జేసింది.

(మిగిలిన సంభాషణను కొనసాగించండి)

(లేదా)

అనాథ బాలల జీవితాల్లో వెలుగులు నింపే అనాథ శరణాలయాలను విరాళాలు ఇచ్చి ఆదుకోవలసిందిగా సందేశమిస్తూ కరపత్రం రూపొందించండి.

## <u>విభాగం- III</u>

**<u>భాషాంశాలు</u>** (12 మార్కులు)

**కింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** 3x2=6 మార్కులు

19. **'కళ్ళలో నిప్పులు పోసుకొనుట'** – ఈ జాతీయానికి గల అర్థాన్ని వివరించి సొంత వాక్య ప్రయోగం చేయండి.

20. **'ఆశ్చర్య పోవడం'** అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తామో తెలిపి దానితో సొంత వాక్యాన్ని రాయండి.

21. వివేకానందుని ఉపన్యాసాలు ఉత్తేజకరంగా ఉంటాయి. అవి యువతకు కనువిప్పు కలిగిస్తాయి.

**పై వాక్యాలలో గల జాతీయాన్ని గుర్తించి దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** 12x1/2=6 మార్కులు

22. దీనికేమైననూ నిమిత్తము లేక మానదు – **ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలోకి మార్చి రాయండి.**

23. నిను హెచ్చు గుందాడుట మముబోటి గృహిణులకు మెచ్చుగాదు. **ఈ వాక్యానికి సరియైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి.**

(అ). నిను ఎక్కువ కుందాడటం మమ్ముబోలిన ఇల్లాళ్ళకు మంచిది గాదు.

(ఆ). నిన్ను ఎక్కువగా బాధ పెట్టడం మా వంటి గృహిణులకు మంచిది కాదు.

(ఇ). నిన్ను ఎక్కువగా కుందులాడటం మమ్ముల వంటి గృహిణులకు మెచ్చుకోలు కాదు.

24. ఆ నాటి చిత్ర కళా ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. అక్కడి చిత్రాలన్నీ అద్భుతంగా ఉన్నాయి. కొన్ని చిత్రాలను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. అందులో కొన్ని చిత్రాలు నాచే వేయబడ్డాయి.

**పై నాలుగు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి విడిగా రాయండి.**

25. స్త్రీల చేత ఒక కొత్త చరిత్ర సృష్టించబడింది – **ఈ వాక్యాన్ని కర్తరీ వాక్యంగా మార్చినప్పుడు ఇలా మారుతుంది.**

స్త్రీలు ఒక కొత్త చరిత్రను………………… **(ఖాళీని పూరించండి)**

26. " చిత్రగ్రీవానికి ఎగరడమనేది పూర్తిగా నేర్పడం నా పరిధిలో లేదు" అని రచయిత అన్నాడు.

**– పై ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

27. **కింది వాటిలో సరియైన ప్రత్యక్ష కథనమేదో గుర్తించి విడిగా రాయండి.**

(అ). "తాను ప్రతి వారితో మర్యాదగా నడుచుకొంటాను" అని నరేష్ రాముతో అన్నాడు.

(ఆ). తాను ప్రతివారితో మర్యాదగా నడుచుకొంటాడని నరేష్ రాముతో అన్నాడు.

(ఇ). "నేను ప్రతివారితో మర్యాదగా నడుచుకొంటాను" అని నరేష్ రాముతో అన్నాడు.

28. రజని తన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకొంది. (**ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థంలోకి మార్చినప్పుడు ఇలా మారుతుంది.**)

రజని తన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా ............ **(ఖాళీని పూరించండి)**

29. **కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.**

చూస్తే, చెప్పి, తెలిసి, వినక

30. **కింది వాటిలో సరైన జతను ఎంపిక చేసి, విడిగా చేయండి.**

(అ). చూస్తే, చేస్తే - చేదర్థకాలు

(ఆ). చూసినా, చేసినా - క్త్వార్థకాలు

(ఇ). చూస్తూ, చేస్తూ - అప్యర్థకాలు

31. భావన భరత నాట్యం, శోభన కథాకళి నేర్చుకొన్నారు. - **ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.**

(అ). సామాన్య వాక్యం

(ఆ). సంశ్లిష్ట వాక్యం

(ఇ). సంయుక్త వాక్యం

32. పిల్లలూ! ఈ మంచి మాట వినండి. పుస్తక పఠనం తప్పక జ్ఞానాన్ని పెంపొందిస్తుంది. <u>నిరంతర పుస్తక పఠనం వలన విద్యార్థి సమగ్ర వికాసాన్ని పొందుతాడు.</u> - **గీత గీసిన వాక్యం ఏ రకమైన వాక్యమో గుర్తించి, విడిగా రాయండి.**

(అ). సామర్థ్యార్థకం

(ఆ). హేత్వర్థకం

(ఇ). ప్రార్థనార్థకం

33. 'నరేష్ బొమ్మలు బాగా గీయగలడు' అనే **సామర్థ్యార్థక వాక్యాన్ని సందేహార్థక వాక్యంగా మార్చి రాయండి.**

(02 T)

# తెలుగు, ప్రశ్నపత్రము-II

### (ప్రథమ భాష)

## మూల్యాంకన నియమావళి

---

**సాధారణ సూచనలు :**

1. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానానికి మార్కులు వేయాలి.
2. సమాధానం విషయానుగుణంగా ఉంటే సగం కంటే ఎక్కువ మార్కులు ఇవ్వాలి.
3. విద్యార్థి రాసిన అంశాలలో అక్షరదోషాలకు 1/8 మార్కు చొ॥న ఒక్కొక్క ప్రశ్నకు గరిష్టంగా ఒక మార్కు చొ॥న తగ్గించాలి.
4. ఒకే విధమైన తప్పును ఒక తప్పుగానే పరిగణించాలి.
5. తప్పు సమాధానాన్ని కొట్టివేసి మార్జిన్‌లో సున్న (0) వేయాలి.
6. అదనపు ప్రశ్నలకు సమాధానాలు రాసినచో మార్కులు వేసి ఎక్కువ మార్కులను మాత్రమే పరిగణనలోకి తీసుకుని మిగిలిన వాటికి "అధికము" అని రాయాలి.
7. అసంగతము, అప్రస్తుతము, అధికము లాంటి విషయాలను మూల్యాంకనములో పొందుపరచాలి.
8. పేజీవారి మార్కులను ఏ పత్రానికి ఆ పత్రంలోనే వేయాలి. మార్కులు లేనిచో సున్న (0) అని రాయాలి.
9. పేజీవారిగా, ప్రశ్నవారీగా మార్కులను సరిచూసుకొన్న తరువాత సమానం చేసి అక్షరాలలో చివర్లో రాయాలి.
10. ఉత్తీర్ణతకు దగ్గరగా ఉన్న విద్యార్థి సమాధాన పత్రాన్ని మరోమారు పరిశీలించి విద్యార్థికి న్యాయం చేయాలి.

# విభాగం- I

**అవగాహన - ప్రతిస్పందన (16 మార్కులు)**

**రామాయణం లోని ఒక కాండ నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి. 4మా**

1x4=4 మార్కులు

క్రమంగా రాసిన ఒక్కొక్క వాక్యానికి ఒక్కొక్క మార్కు ఇవ్వాలి.

**సూచనః సరియైన క్రమంలో ఒకటి నుండి నాలుగు స్థానాలలో అమర్చిన ప్రతి వాక్యానికి ఒక్క మార్కు ఇవ్వాలి.**

**1.** ఈ, అ, ఇ, ఆ

ఈ) లంకలో రావణుడు మంత్రులతో సమావేశమయ్యాడు.

అ) శ్రీరాముడు యుద్ధనీతిని అనుసరించి సైన్యాన్ని వివిధ భాగాలుగా విభజించాడు.

ఇ) లంక మీదికి దండయాత్ర మొదలయ్యింది.

ఆ) ఇంద్రుడు పంపగా మాతలి దివ్యరథముతో శ్రీరాముడి దగ్గరకు వచ్చాడు.

**2. కింది అపరిచిత పద్యాలలో ఒకదానికి అర్థవంతంగా భావాన్ని రాయండి.** 1x4=4 మార్కులు

దోషాలు లేకుండా సంబోధనతో భావాన్ని రాస్తే 3 మార్కులు ఇవ్వాలి.

వాక్యనిర్మాణానికి 1 మార్కు ఇవ్వాలి.

సరసము విరసము కొఱకే
పరిపూర్ణ సుఖంబులధిక బాధల కొఱకే
పెరుగుట విఱుగుట కొఱకే

ధర తగ్గుట హెచ్చుట కొఱకు తథ్యము సుమతీ!

భావంః ఓ సుమతీ! సరసపు మాటలు విరోధం కొరకే. అధిక సుఖాలు బాధల కొరకే. పెరగడం కూడా విరగడం కొరకే. ధరలు తగ్గడం కూడా పెరగడం కొరకే. ఇది వాస్తవం.

**(లేదా)**

ఉప్పు లేని కూర యొప్పదు రుచులకు

పప్పు లేని తిండి ఫలము నీదు

అప్పులేని వాడె యధిక సంపన్నుడు

విశ్వదాభిరామ! వినుర వేమ!

భావంః ఓ వేమా! ఉప్పులేని కూర రుచిగా ఉండదు. పప్పులేని తిండి వల్ల ఫలితం లేదు. అప్పులేని వాడే లోకంలో గొప్ప సంపన్నుడు.

**కింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4x1=4 మార్కులు

**సూచనః సరియైన సమాధానం రాసినచో ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు ఇవ్వాలి.**

3) జ. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే ఆరింటిని అరిషడ్వర్గాలు అంటారు.

4) జ. చెవి, ముక్కు, నోరు, కన్ను, చర్మము అనేవి జ్ఞానేంద్రియాలు.

5) జ. ఇంద్రియాలు రెండు రకాలు. 1. కర్మేంద్రియాలు 2. జ్ఞానేంద్రియాలు

6) జ. ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయాలి.

**కింది సంభాషణను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4x1=4 మార్కులు

**సూచనః ఇచ్చిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు రాస్తే ఒక్కొక్క సమాధానానికి ఒక్కొక్క మార్కు ఇవ్వాలి.**

7) జ.  పై సంభాషణ రాము, చరణ్ అనే పిల్లల మధ్య జరిగింది.

8) జ.  చరణ్ తాతయ్య దగ్గరకు వెళ్ళడం వల్ల బడికి వెళ్ళలేదు.

9) జ. చరణ్ పద్యాలు, క్విజ్ పోటీలలో రాము వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొంటున్నారు.

10) జ.  ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయాలి.

## విభాగం- II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత 22 మార్కులు**

**సూచన: 11 నుండి 16 వరకు గల ప్రశ్నలకు సంబంధిత అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.**

**కింది ప్రశ్నలు అన్నింటికీ నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** 5x2=10 మార్కులు

**సూచన: విషయమునకు ఒక మార్కు**

**వాక్య నిర్మాణానికి ఒక మార్కు ఇవ్వాలి - 2మార్కులు**

11) **"సుగ్రీవుడు" పాత్ర స్వభావం రాయండి.**

జ. సుగ్రీవుడు వానర రాజు. వాలికి తమ్ముడు. ఋష్యమూక పర్వతం మీద నివసించాడు. అగ్నిసాక్షిగా రామునితో స్నేహం చేశాడు.రాముని సహాయంతో వాలిని చంపి కిష్కింధకు రాజైనాడు. సీతాన్వేషణలోనూ, రామ, రావణ యుద్ధంలోనూ సహాయపడ్డాడు.స్నేహానికి విలువ ఇచ్చేవాడు.

12)**"మీరు చెప్పినట్లుగా నడుచుకొమ్మని మా నాన్నగారు నన్ను ఆజ్ఞాపించారు. వారి ఆజ్ఞ నాకు శిరోధార్యం" అని శ్రీరాముడు విశ్వామిత్రునితో అన్న మాటలను బట్టి నీవేమి గ్రహించావు?**

జ. శ్రీరాముడు పితృవాక్య పరిపాలకుడు అని గ్రహించాను. తండ్రి మాట మీద భక్తి, గౌరవాలు కలవాడని గ్రహించాను.తండ్రి చెప్పినట్టుగా నడుచుకుంటాడని గ్రహించాను.గురువులమాట కాదనడని గ్రహించాను.

13) **మారీచుడు బంగారు జింకగా మారిన సంఘటన మీకు తెలుసు కదా! అందుకు గల కారణాలు ఏమిటి?**

జ.మారీచుడు రావణుని బలవంతం వల్ల బంగారు జింకగా మారాడు. దుర్మార్గుడైన రావణుని చేతిలోచావడం కన్నా ధర్మాత్ముడైన రాముని చేతిలో మరణించడం మేలని భావించి సీతాపహరణానికి సహకరించాడు. రావణుడి నిర్ణయాన్ని మార్చడానికి ప్రయత్నించి గత్యంతరం లేక సహకరించాడు.

14) **"విరాధుని వృత్తాంతాన్ని" మీ సొంత మాటల్లో రాయండి.**

జ.విరాధుడు శాపవశాత్తు రాక్షసుడిగా మారిన గంధర్వుడు.దండకారణ్యంలో నివసించేవాడు. రామ,లక్ష్మణు లను తన భుజాలపై వేసుకుని తీసుకువెళ్ళాడు. రామ,లక్ష్మణులు విరాధుని భుజాలను నరికి చంపివేశారు. గోతిలో పూడ్చిపెట్టే ప్రయత్నం చేశారు. విరాధుడు తన వృత్తాంతాన్ని వివరించి శాపవిముక్తి పొందాడు.

15) **హనుమంతుని మాట తీరును మెచ్చుకొంటూ శ్రీరాముడు లక్ష్మణునితో ఏమన్నాడో రాయండి.**

జ. హనుమంతుడి మాట తీరు శ్రీరామునికి ఎంతో నచ్చింది. హనుమంతుడు వేదాలను, వ్యాకరణాన్ని చదివాడని రాముడు గుర్తించాడు. తప్పులు లేకుండా స్పష్టంగా మనస్సుకు హత్తుకునేటట్లు మాట్లాడడం హనుమంతునికే సాధ్యమని రాముడు లక్ష్మణునికి చెప్పాడు. అతని మాట తీరుకు కత్తి ఎత్తిన శత్రువుకు కూడా చంపడానికి చేతులు రావని రాముడు హనుమంతుడిని మెచ్చుకున్నాడు.

**గమనిక: పై అంశాల వంటివి ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.**

**ఈ కింది ప్రశ్నలలో ఒకదానికి ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబు రాయండి.** 1x4=4 మార్కులు

**సూచన: సంబంధిత అంశములు ఏవి రాసినా కింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వాలి.**

**విషయమునకు 2 మార్కులు**

**వాక్య నిర్మాణమునకు 1 మార్కు**

**పదజాలమునకు 1 మార్కు మొత్తం 4 మార్కులు ఇవ్వాలి.**

**16) హనుమంతుడు "లంకాదహనం" గావించిన విధానాన్ని వివరించండి.**

జ. అంగదుని నాయకత్వంలో వానర సైన్యం దక్షిణ దిక్కుకు బయలుదేరింది. హనుమంతుడు సముద్రాన్ని దాటి లంకకు చేరుకున్నాడు. లంకలో సీతను వెతికాడు. అశోకవనంలో ఆమెను కనిపెట్టాడు. సీతతో రామదూతగా పరిచయం చేసుకున్నాడు. రావణుని శక్తి, సామర్థ్యాలను తెలుసుకోవడానికి అశోకవనాన్ని ధ్వంసం చేశాడు. రావణుడు హనుమంతుని బంధించి, తోకకు నిప్పు పెట్టాడు. హనుమంతుడు విభీషణుని భవనం తప్ప మొత్తం లంకను కాల్చాడు. సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.

**గమనిక: పై అంశాల వంటివి ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.**

**(లేదా)**

**వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన తీరును వివరించండి.**

జ. వాల్మీకి మునిశ్రేష్ఠుడు. నారదుని ద్వారా రామకథను విన్నాడు. తమసానదికి స్నానానికి వెళ్ళిన అతనికి నదీ తీరంలో చెట్టుపైన విహరిస్తున్న క్రౌంచ పక్షుల జంట కనిపించింది. వాటి అనురాగం ముచ్చటగొలిపింది. ఇంతలో ఒక బోయవాడు అందులో మగ పక్షిని నేలకూల్చాడు. మనసుకు బాధ కలిగించే ఆ సంఘటన చూడగానే వాల్మీకి నోటివెంట సమానాక్షరాలు గల శ్లోకం వెలువడింది. ఆశ్రమానికి వచ్చినా అతనికి ఆ దృశ్యమే కనులముందు మెదల సాగింది. ఆశ్రమానికి వచ్చిన బ్రహ్మ అదంతా తన సంకల్ప ప్రభావం వల్లే జరిగిందని, రామాయణ రచనకు శ్రీకారం చుట్టమని ఆదేశించాడు. బ్రహ్మ ఆదేశానుసారం వాల్మీకి రామాయణ రచనకు పూనుకున్నాడు.

**గమనిక: పై అంశాల వంటివి ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.**

**కింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** 2x4=8 మార్కులు

**సూచన: 17, 18 ప్రశ్నలకు ఒక్కొక్క దానినుండి ఒక్కొక్క ప్రశ్నకు మాత్రమే సమాధానం రాయాలి. సరైన సమాధానానికి తగిన విధంగా మార్కులు ఇవ్వాలి.**

**17) 'వెన్నెల' పాఠ్యభాగం ఆధారంగా ఎఱ్ఱన రచనా శైలిని గురించి పొగుడుతూ, మీ మిత్రునికి/మిత్రురాలికి లేఖ రాయండి.**

**ఎర్రన రచనా శైలిని గురించి లేఖ.**

**సూచన: లేఖా రచనలో పాటించవలసిన ముఖ్యాంశాలు**

ప్రదేశము మరియు తేదీలకు - 1/2 మార్కు,

సంబోధనకు - 1/2 మార్కు,

విషయమునకు - 2 మార్కులు,

దిగువు సంబంధ వాచకానికి - 1/2 మార్కు,

చిరునామాకు - 1/2 మార్కు మొత్తం 4 మార్కులు ఇవ్వాలి.

**(లేదా)**

**"కోపం మంచిది కాదు" అనే అంశం మీద 'భిక్ష' పాఠ్యభాగం ఆధారంగా వ్యాసం రాయండి.**

**కోపం అనర్థదాయకం అనే అంశం పై వ్యాసం.**

**సూచనః వ్యాస రచనలో పాటించవలసిన ముఖ్యాంశాలు**

ఉపోద్ఘాతానికి 1 మార్కు,

విషయ విశ్లేషణ, పదజాలానికి 2 మార్కులు,

ముగింపు కు 1 మార్కు మొత్తం 4 మార్కులు ఇవ్వాలి.

18) 'ధన్యుడు' పాఠ్యభాగంలో హిరణ్యకుడికి మంథరుడికి మధ్య జరిగిన సంభాషణను సొంతంగా రాయండి.

(లోభ బుద్ధితో ప్రవర్తించి హిరణ్యకుడు చంపకవతి పట్టణంలోని తన నివాసాన్ని కోల్పోయి, అడవుల పాలవుతాడు. మంథరుడు అతనికి స్నేహితుడవుతాడు. అతని కోరిక మీద హిరణ్యకుడు తన పూర్వ వృత్తాంతాన్ని చెబుతాడు.)

మంథరుడుః హిరణ్యకా! నీవు ఇలా అడవుల పాలు కావడానికి కారణం ఏమిటి?

హిరణ్యకుడుః అత్యాశ నన్ను కష్టాలపాలు జేసింది.

(మిగిలిన సంభాషణను కొనసాగించండి)

హిరణ్యకుడికి, మంథరుడికి మధ్య జరిగిన సంభాషణ కొనసాగింపు.

**గమనికః సృజనాత్మకమైన, అర్థవంతమైన, ప్రశ్నకు అనుగుణమైన, ఏవైనా ఎనిమిది సంభాషణలు రాసినచో ఒక్కొక్క దానికి అర్థమార్కు వంతున 4 మార్కులు ఇవ్వాలి.**

(లేదా)

అనాథ బాలల జీవితాల్లో వెలుగులు నింపే అనాథ శరణాలయాలను విరాళాలు ఇచ్చి ఆదుకోవలసిందిగా సందేశమిస్తూ కరపత్రం రూపొందించండి.

**సూచనః కరపత్ర రూపకల్పనలో పాటించవలసిన నియమాలు**

అనాథ శరణాలయాలకు విరాళాలు ఇవ్వండని కోరుతూ కరపత్రం రూపొందించడం.

నినాదం/సూక్తి తో ప్రారంభించుట - 1 మార్కు,

విషయ విశ్లేషణకు - 2 మార్కులు,

ముగింపు/దిగువ సంబంధ వాచకానికి - 1 మార్కు మొత్తం 4 మార్కులు ఇవ్వాలి.

(బృందం/సంఘం/సమూహం)

## విభాగం- III.

**భాషాంశాలు.12 మార్కులు**

**కింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** 3x2=6మార్కులు

19) **కళ్లల్లో నిప్పులు పోసుకొనుటః** ఈ జాతీయానికి గల అర్థాన్ని వివరించి సొంతవాక్య ప్రయోగం చేయండి.

**సూచనః జాతీయం వివరణకు1మార్కు, సొంతవాక్య ప్రయోగానికి1మార్కు ఇవ్వాలి.**

జ) 'కళ్లల్లో నిప్పులు పోసుకొనుట' అనే ఈ జాతీయాన్ని ఇతరుల బాగును చూసి ఓర్వలేకపోవడం అనే అర్థంలో వాడుతారు.

సరియైన వాక్య ప్రయోగం చేయాలి.

**20) 'ఆశ్చర్యపోవడం' అని చెప్పడానికి ఏ జాతీయాన్ని ఉపయోగిస్తామో తెలిపి దానితో సొంతవాక్యాన్ని రాయండి.**

**సూచనః జాతీయ పదానికి1 మార్కు, సొంతవాక్య ప్రయోగానికి1 మార్కు ఇవ్వాలి.**

**జ**)ఆశ్చర్యపోవడం అని చెప్పడానికి **'ముక్కున వేలేసుకోవడం'**, **'తెల్లముఖం వేయడం'** అనే జాతీయాలను ఉపయోగిస్తారు.

సరియైన వాక్య ప్రయోగం చేయాలి.

21) వివేకానందుని ఉపన్యాసాలు ఉత్తేజకరంగా ఉంటాయి. అవి లక్ష్యాన్ని మరచిన యువతకు కనువిప్పు కలిగిస్తాయి.

**సూచనః పై వాక్యాలలో గల జాతీయాన్ని గుర్తించి దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.**

**జ**) వాక్యంలో ఉపయోగించిన జాతీయం **'కనువిప్పు'**. **'జ్ఞానోదయం కలుగుట'** అనే సందర్భంలో ఈ జాతీయాన్ని ఉపయోగిస్తారు.

**జాతీయ పదాన్ని గుర్తించినందుకు1 మార్కు, సందర్భం రాసినట్లయితే 1 మార్కు ఇవ్వాలి.**

**సూచనః 22నుండి33 వరకు గల ప్రశ్నలలో ప్రతి సరియైన సమాధానానికి1/2 మార్కు ఇవ్వాలి.**

22) జ. దీనికేదైనా కారణం ఉండకపోదు

23) జ. ఆ) నిన్ను ఎక్కువగా బాధ పెట్టడం మా వంటి గృహిణులకు మంచిది కాదు.

24) జ. అందులో కొన్ని చిత్రాలు నాచే వేయబడ్డాయి.

25) జ. సృష్టించారు

26) జ. చిత్రగ్రీవానికి ఎగరడం అనేది పూర్తిగా నేర్పడం తన పరిధిలో లేదని రచయిత అన్నాడు.

27) జ. ఇ) "నేను ప్రతివారితో మర్యాదగా నడుచుకొంటాను" అని నరేష్ రాముతో అన్నాడు.

28) జ. జరుపుకోలేదు.

29) జ. వినక.

30) జ. అ) చూస్తే, చేస్తే - చేదర్థకాలు

31) జ. ఇ) సంయుక్త వాక్యం

32) జ. ఆ) హేత్వర్థకం

33) జ. నరేష్ బొమ్మలు బాగా గీయగలడో, లేడో.